PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 77 | 30 మంగళవారం, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# భవిష్యత్ అభివృద్ధి దిశలపై విస్తృత చర్చలు...



- వినూత్న ఆలోచనల వేదికగా విశాఖ సిఐఐ సదస్సు
- ఫ్యూచరిస్టిక్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి,జూన్29( ప్రజా సీమ):**

విశాఖలో జరగబోయే పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో కేవలం పెట్టుబడులు, వ్యాపార అవకాశాలపైనే కాకుండా పబ్లిక్ పాలసీలు, వినూత్న ఆలోచనలు, భవిష్యత్ అభివృద్ధి దిశలపై కూడా విస్తృత చర్చలు జరగాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ...మిగతా 2 లో...



## తిరుమలలో ముగిసిన జేష్ఠాభిషేకం

- మహాశాంతి హోమంతో ముగించిన వేదపండితులు

**తిరుమల,జూన్29( ప్రజా సీమ):**

తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం ఆదివారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునః దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయ నాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ...మిగతా 2 లో...



## నగరంలో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

- వచ్చే అసెంబ్లీకి ఇప్పటి నుంచే కసరత్తు
- పార్టీ శ్రేణులకు కిషన్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్,జూన్29( ప్రజా సీమ):**

మనమందరం ఇప్పటి నుంచే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

...మిగతా 2 లో...




## కోవిడ్ తరవాత పెరిగిన సైబర్ నేరాలు

మోసపోతున్న వారిలో చదువుకున్నవారే ఎక్కువ
సైబర్ క్రైమ్ నివారణ ఆధునిక టెక్నాలజీ వినియోగం
సైబర్ క్రైమ్స్ రికవరీ మేళాలో హోంమంత్రి అనిత

**విశాఖపట్నం,జూన్29( ప్రజా సీమ):**

కొవిడ్ తర్వాత సైబర్ నేరాలు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం సైబర్ క్రైమ్‌పై దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్‌కు టూల్స్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం సైబర్ క్రైమ్స్ రికవరీ మేళా నిర్వహించారు. ఈ మేళాకు ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత పాల్గొనగా, సీపీ శంఖబ్రాత బాగ్చి, పోలీస్ అధికారులు హాజరయ్యారు. సైబర్ క్రైమ్ బాధితులకు రికవరీ చేసి చెక్కులను హోం మంత్రి అందజేశారు. చదువుకున్నవారే సైబర్ నేరాలకు గురవుతున్నారని హోం మంత్రి అనిత చెప్పుకొచ్చారు. సైబర్ నేరాలకు గురైన 310 మందికి సుమారు ఆరు కోట్ల రూపాయలు రికవరీ చేసి అందించామని తెలిపారు. సైబర్ క్రైమ్‌లో టెక్నాలజీని పూర్తిగా వాడుతున్నామని వివరించారు. ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ...మిగతా 2 లో...

## విజయ్ ప్రభుత్వం కూలడం ఖాయం

- అది ఎంతో దూరం లేదన్న మాజీ సీఎం స్టాలిన్

**చెన్నై,జూన్29( ప్రజా సీమ):**



తమిళనాడు రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తాజాగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి పదవీ కాలాన్ని పూర్తి చేయదని స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే మూడు నుంచి ఆరు నెలల్లో విజయ్ మైనారిటీ ప్రభుత్వం కూలిపోవచ్చని స్టాలిన్ అన్నారు. ఇది నిలబడే ప్రభుత్వం కాదంటూ ప్రకటన చేశారు. తాజాగా డీఎంకేలో కొందరు కార్యకర్తల చేరిక సందర్భంగా నిర్వహించిన సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం స్థిరంగా కనిపించడం లేదని, రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు. ...మిగతా 2 లో...



## దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతి

- హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలి
- రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి
- ప్రారంభానికి ప్రధాని మోడీకి ఆహ్వానం
- నిర్మాణ సంస్థలతో సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి,జూన్29( ప్రజా సీమ):**

యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువు కంటే ముందే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రూ.50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని అధికారులు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్ ఫ్రా, ఎల్పీఎస్ ఇన్ ఫ్రా, సహా అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల లాంటి ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగంగా చేసేందుకు అవసరమైన మానవ వనరులు, యంత్రాలు ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...



## ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

## ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం...

**విక్టోరియా,జూన్29( ప్రజా సీమ):**

భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది.

...మిగతా 2 లో...



## గ్రామీణాభివృద్ధి పథకాల్లో తెలంగాణ వెనకబాటు

- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూన్29( ప్రజా సీమ):**

గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయా పథకాల అమలును పరిశీలించినప్పుడు ఇది కనిపించిందన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంపై ఆయన వ్యాఖ్యలు చేశారు. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 27 రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు హాజరయ్యారు. ...మిగతా 2 లో...

## ముఖం చాటేసిన నైరుతి

- దేశవ్యాప్తంగా వర్షాల కోసం ఎదురుచూపు
- ఏరువాక సాగక రైతన్న ఆందోళన



# ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం...

మొదటిపేజీ తరువాయి

రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గో÷-డలెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్-సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ.. భారత ప్రధానికి అందజేశారు.

# నగరంలో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి

రానున్న మూడు కార్పొరేషన్ ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ రోజు నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. రానున్న ట్రై-కార్పొరేషన్ ఎన్నికల్లో మూడింటికి మూడు స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లో తిరగాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి బాధ్యతగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్ నగరం ప్రస్తుతం మజ్లిస్ పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకుందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో ఏ అధికారులు ఉండాలో, ఎవరు ఎక్కడ పని చేయాలో సెక్రటేరియట్ నుండి కాకుండా దారుసలాం నుండి వచ్చే ఆదేశాలే నిర్ణయిస్తున్నా యని మండిపడ్డారు. ఈ దారుణమైన పరిస్థితి మారాలంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు గతంలో బీఆర్ఎస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా ప్రజలను మోసం చేసి మజ్లిస్ పార్టీకే కొమ్ముకాశాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి 50 శాతం స్థానాలు అందించి మోదీ ప్రభుత్వానికి అండగా నిలిచారని, అదే నమ్మకంతో రాష్ట్రంలోనూ మార్పు కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో,రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'సర్' పక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మజ్లిస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. సర్ వస్తుందంటే మజ్లిస్ పార్టీ ఎందుకు అంతగా భయపడుతోంది? పాతబస్తీలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, ఇతర అక్రమ వలసదారుల ఓట్లు ఎక్కడ తొలగిపోతాయోనని వారికి వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మీద నమ్మకం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ పక్రియలో పనిచేసేది కేంద్ర అధికారులు కాదు, తెలంగాణ ఉద్యోగులేనని గుర్తుచేశారు. గత 2002 లో ఇలాంటి సర్వే జరిగినప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ భాగస్వామ్యమే ఉందని, నాడు లేని భయం ఈ రోజు ఎందుకు అని నిలదీశారు. పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు అక్రమ వలసదారులు మనవాళ్లపై అరాచకాలు చేశారని, కానీ అక్కడ బీజేపీ పట్టు సాధించాక వారంతా తోకముడిచి బంగ్లాదేశ్ పారిపోతున్నారని వివరించారు. నగర రక్షణ కోసం 'సర్' లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, దీనిని అడ్డుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఒకవేళ మీ ఓటు హైదరాబాద్‌లో ఉంటే గ్రామాల్లో రేషన్ కార్డులు, పింఛన్లు పోతాయంటూ కాంగ్రెస్ నాయకులు అమాయక ప్రజలను బెదిరిస్తున్నారు. ఓటు హక్కుకు, సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం ఉండదు. దీనివల్ల ఎవరి కార్డులు కట్ అవ్వవని ప్రజలకు భరోసా ఇచ్చారు. కార్యకర్తలంతా బీఎల్ఓలతో కలిసి తిరిగి ప్రజల ఓటు హక్కును కాపాడాలని సూచించారు.

# ముఖం చాటేసిన నైరుతి

మొదటిపేజీ తరువాయి

గత 146 ఏండ్ల వాతావరణ చరిత్రలో ఈ జూన్ నెల అత్యంత పొడిగా నమోదైన నెలల్లో ఒకటిగా నిలిచిందని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. మొత్తంగా దేశంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ ముఖం చాటేశాయి. జూన్ 4 నుంచి 28 మధ్య సాధారణంగా 141.4 ఎంఎం వర్షం కురువాల్సి ఉండగా, ఈసారి 77.1 ఎంఎం వర్షపాతమే నమోదైంది. కదిలే మేఘాలు ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాలు, దక్షిణ-మధ్య అరేబియా సముద్రానికే పరిమితమయ్యాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన వర్షపాతం పటం రుతుపవనాల అస్థిర ప్రభావాన్ని తెలియజేస్తున్నది. గుజరాత్ 86 శాతం వర్షపాతలోటుతో ఉండగా, మహారాష్ట్రలో 60 శాతం లోటు నమోదైంది. మధ్యప్రదేశ్ లో 42 శాతం, యూపీలో 59 శాతం, బీహార్‌లో 52 శాతం, ఒడిశాలో 53 శాతం, తెలంగాణలో 32 శాతం, కర్ణాటకలో 47 శాతం వర్షపాత లోటు రికార్డయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ.. ఎల్ నినో ప్రభావం వల్ల చాలాప్రాంతాల్లో చినుకుజాడ కరువైంది. వానకాలం సాగుపై రైతుల్లో ఆందోళన పెరుగుతున్నది. జూన్ 15 నాటికి దేశంలోని దక్షిణ, తూర్పు, ఈశాన్య ప్రాంతాలకు విస్తరించిన రుతుపవనాలు, తర్వాత స్తంభించిపోయాయి. దేశంలోని చాలాప్రాంతాల్లో 40 శాతం తకువ వర్షపాతం నమోదయ్యింది. జూన్ నెల లోటును భర్తీ చేయడానికి కొంతసమయం పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. వాతావరణంలో తేమ శాతం పెరుగడం వల్ల, సుదీర్ఘ పొడికాలం తర్వాత అకస్మాత్తుగా కురిసే భారీవర్షాలు, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో మహబూబాబాద్ జిల్లా మరిపెడలో 8.35 సెం.మీ, కరీంనగర్ జిల్లా రామడుగులో 6.94 సెం.మీ, కరీంనగర్ రూరల్‌లో 6.15 సెం.మీ, జగిత్యాల జిల్లా వెల్గటూర్‌లో 5.20 సెం.మీ, మెట్‌పల్లిలో 4.31 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో 5.20 సెం.మీ, సూర్యాపేట జిల్లా మద్దిరాళ్లలో 4.09 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదయినట్లు అధికారులు తెలిపారు.

# భవిష్యత్ అభివృద్ధి దిశలపై విస్తృత చర్చలు...

మొదటిపేజీ తరువాయి

ప్రాంతీయ సదస్సుల్లో కూడా ఎంఓయూలు కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వ్యవసాయం, ఉద్యానరంగం, ప్రకృతి వ్యవసాయం, సర్క్యులర్ ఎకానమీ, ఆధ్యాత్మికత, స్ట్రెస్ ఫ్రీ వర్క్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పెట్టుబడుల విలువ, ఎంఓయూల సంఖ్య కంటే నాలెడ్జ్ షేరింగ్ ఎంత మేరకు జరిగిందన్నదే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ నెలలో నిర్వహించనున్న 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. భాగస్వామ్య సదస్సులో జరిగే చర్చలు ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించేలా ఉండాలని, ఫ్యూచరిస్టిక్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చంద్రబాబు సూచించారు. అలాగే ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన నిపుణులు సదస్సులో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతిలో సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కేంద్రం భవిష్యత్ నాయకత్వం, ఆవిష్కరణలు, ప్రపంచ స్థాయి విధాన చర్చలకు వేదికగా నిలవనుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నంలో 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'నేవిగేటింగ్ చేంజ్: లీడర్‌షిప్, టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ ట్రేడ్ ఇన్ ఎ ట్రాన్స్‌ఫార్మింగ్ వరల్డ్' అనే థీమ్‌తో ఈ అంతర్జాతీయ స్థాయి సదస్సు జరగనుంది. ప్రధాన సదస్సుకు ముందు విశాఖపట్నం, రాజమండ్రి లేదా కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిలలో ప్రాంతీయ భాగస్వామ్య సమావేశాలు నిర్వహించే అంశంపై కూడా చర్చ జరిగింది. ఈ సమావేశాల ద్వారా వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఎంఓయూలు, మినిస్టీరియల్ సెషన్లు, ప్లీనరీ సమావేశాలు, దేశాల వారీగా ప్రత్యేక సెషన్లు, బీ2బీ (బిజినెస్ టు బిజినెస్), బీ2జీ (బిజినెస్ టు గవర్నమెంట్) సమావేశాలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర మంత్రులు, విదేశీ ప్రతినిధి బృందాలను విశాఖ సదస్సుకు ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. సదస్సుకు విస్తృత ప్రచారం కల్పించేందుకు జూలై నుంచి సెప్టెంబర్ వరకు దేశ, విదేశాల్లో రోడ్ షోలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, ముంబై, కోయంబత్తూర్, అహ్మదాబాద్, హైదరాబాద్ నగరాల్లో ప్రత్యేక రోడ్ షోలు చేపట్టనున్నారు. ఈ సమావేశానికి మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తిరుమలలో ముగిసిన జేష్టాభిషేకం

మొదటిపేజీ తరువాయి



సాయంత్రం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీ సదాశివరావు, శ్రీమతి జానకి దేవి ,శ్రీమతి సుచిత్ర ఎల్లా, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తిరుచానూరులో జరుగుతున్న శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అమ్మవారు పద్మ పుష్కరిణిలో తెప్పపై విహరించి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, సహస్రనామార్చన, నిత్యార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పద్మ పుష్కరిణి వద్దనున్న నీరాడ మండపంలో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన తెప్పోత్సవంలో అమ్మవారు ఐదు చుట్లు తిరిగి భక్తులకు అభయప్రద దర్శనం ఇచ్చారు. అనంతరం గజవాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు ఆశీస్సులు అందించారు. సోమవారం వార్షిక తెప్పోత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారు పద్మ పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహించనున్నారు. అనంతరం గరుడ వాహనంపై అమ్మవారు మాడవీధుల్లో విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.

## గ్రామీణాభివృద్ధి పథకాల్లో
# తెలంగాణ వెనకబాటు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం గురించి ఆయన మాట్లాడుతూ.. పీఎంజీఎస్‌వై రహదారుల పనులు వేగవంతం కావాలని చెప్పారు. పెండింగ్ రహదారి పనులు పూర్తి చేయాలని సూచించారు. పీఎం ఆవాస్ సర్వే త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రితోపాటు ఉన్నతాధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని వారికి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ స్పష్టం చేశారు. అలాగే గ్రామాల అభివృద్ధే వికసిత్ భారత్‌కు పునాది కావాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన సూచించారు. జులై 1వ తేదీ నుంచి వికసిత్ భారత్ గ్రామీణ యోజన అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిధుల వాటా సమయానికి విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ కోరారు.గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో ముందంజలో ఉందంటూ ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ ప్రశంసలు కురిపించారు. వీబీజీఆర్ఎం ఏజీఐకి నోటిఫికేషన్ పూర్తి చేసిన రాష్ట్రాల జాబితాలో ఏపీ ఉందన్నారు. జులై 2వ తేదీన తిరుపతిలో వీబీజీఆర్ఎంఏజీఐ ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ జాతీయ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆతిథ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశామన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాణ్యతలో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రాల్లో ఏపీకి స్థానం దక్కిందని మంత్రి శివరాజ్‌సింగ్ పేర్కొన్నారు.

# దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతి

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్టు మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమూ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. భవిష్యత్ నగరంగా నిర్మిస్తు?న్న అమరావతి నిర్మాణంలో పని చేశామన్న బ్రాండ్ ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సూచించారు. కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనుల్ని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల నివాసాలు, రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ పుణ్య క్షేత్రాలు, నదుల నుంచి పవిత్రమైన మట్టి, నీళ్లు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని.. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని ఆపేశారని సీఎం అన్నారు. గడచిన రెండేళ్లుగా అమరావతి నిర్మాణాన్ని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా నిర్మాణం చేస్తున్న అమరావతిలో భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టు సంస్థలు పనిచేయాలని సీఎం సూచించారు. పనులు పూర్తి అయ్యాక రాజధాని నిర్మాణాల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని సీఎం తెలిపారు. నిర్మాణ పనుల వేగంతో పాటు నాణ్యత పై కూడా ఎక్కడా రాజీ లేకుండా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాలు ఐకానిక్ నిర్మాణాలుగా ఉండాలని పేర్కొన్నారు. అమరావతికి పేరు తెచ్చేలా ఈ భవనాలను నిర్మించాలన్నారు. రాజధాని నిర్మాణంలో చిన్న ఇబ్బందులు కూడా
లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ, బీఎస్ఆర్, కేఎంవీ సహా వేర్వేరు కాంట్రాక్టు సంస్థలు చేపట్టిన పనులకు సంబంధించిన అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

# కోవిడ్ తరవాత పెరిగిన సైబర్ నేరాలు

మొదటిపేజీ తరువాయి

సైబర్ క్రైమ్‌లో ఎవరైనా మోసపోతే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. అలాగే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను అందజేస్తున్నామని చెప్పారు. సైబర్ నేరాల దర్యాప్తులో టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలకు బాగా చదువుకున్నవారు కూడా బలవుతున్నారని హోంమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక, సైబర్ నేరాల నియంత్రణ లో ప్రజల అప్రమత్తత కూడా కీలకమని హోంమంత్రి అన్నారు. ప్రభుత్వం సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతుందని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## విజయ్ ప్రభుత్వం
# కూలడం ఖాయం

మొదటిపేజీ తరువాయి



భవిష్యత్తులో పరిస్థితులు ఎలా మారతాయో వేచి చూడాలని అన్నారు. 'మా ప్రగతిశీల కూటమిలోని కొన్ని పార్టీల వ్యూహాత్మక పొత్తు, మద్దతు వల్లే ఈ టీవీకే ప్రభుత్వం మనుగడ సాగించగలుగుతోంది' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఇది అస్థిరమైన ఏర్పాటు. ఈ వాహనం ఏ కూడలిలో అకస్మాత్తుగా ఆగిపోతుందో మనకు తెలియదు అందుకే నేను మీకు చెబుతున్నాను.. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. అవి మూడు నెలల్లో జరగవచ్చు, లేదా ఆరు నెలల్లో జరగవచ్చు. ఐదేళ్ల కాలం పాటు వేచి ఉండే స్థితిలో మనం లేము. ఎలాంటి రాజకీయ పరిస్థితికైనా నూటికి నూరు శాతం మనం సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు స్టాలిన్ సూచించారు.

ప్రజాసీమ

# సర్ పై అప్రమత్తంగా ఉండండి..

**-ఓటు చాలా విలువవైనది....!-వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.**

రైల్వే కోడూరు ( ప్రజా సీమ ):

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు క్రియాశీలక కార్యకర్తలతో సమావేశమైన వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ప్రతి ఓటర్ కు అవగాహన కల్పించాలని ఎన్ ఆర్ ఐ ఓటర్లు ఎవరైతే ఉన్నారో వారు ఆందోళన చెందరాదని , కుటుంబ సంబంధీకులు సంరక్షకులు గాని ఏనుమరేషన్ ఫామ్ ను అందుకొని సంబంధించిన ఆధారాలు జతపరిచి బి ఎల్ ఓ కు అందజేయాలని తెలిపారు. సర్ ప్రక్రియలో తప్పులు లేకుండా ఫామ్స్ నింపాలని సూచించారు . అందరూ తమ తమ పంచాయితీలోని పిఎస్ పరిధిలో తిరిగి ఓటర్లను చైతన్య పరచాలని కోరారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

**మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో గొర్ల ముదివేడు పాఠశాలకు బస్సు సౌకర్యం**





రాయచోటి(ప్రజా సీమ)

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గంలోని గొర్ల ముదివీడు ఉన్నత పాఠశాల విద్యార్థులు చాలాకాలంగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమ స్యను పాఠశాల ప్రధానోపాధ్యా యులు నరేంద్ర రెడ్డి రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకున్న వెంటనే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. మంత్రి చొరవతో గొర్ల ముదివీడు ఉన్నత పాఠశాలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడింది. ఇకపై ఈ బస్సు నిత్యం గొర్ల ముదివీడు మార్గంలో ప్రయాణిస్తూ విద్యార్థులకు సురక్షితమైన, సమయపాలనతో కూడిన రవాణా సౌకర్యాన్ని అందించనుంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంతో విద్యార్థులు, విద్యార్థినులు ఇకపై రవాణా ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకునే అవకాశం లభించింది. గ్రామ ప్రజలకు కూడా ఈ ప్రత్యేక బస్సు ఎంతో ఉపయోగకరంగా మారింది. ప్రత్యేక బస్సు గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు , మాజీ గ్రామ సర్పంచ్ జిలానీ భాషా హర్షాతిరేకాలతో బస్సుకు పూలదండలు వేసి ఘన స్వాగతం. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వాన్ని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అనే లక్ష్యంతో పనిచేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ మరోసారి ప్రజల ప్రశంసలు అందుకున్నారు.

# రైతుసంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం.**

రైల్వే కోడూరు (ప్రజా సీమ):

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలంలో .. రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఏలూరులో జూలై మూడు నాలుగు ఐదవ తేదీల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సోమవారం యమగోలపల్లి గ్రామ బొప్పాయి పంట అరటి పంట పంట పొలాలలో రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రాలను రైతులతో కలిసి విడుదల చేసి ఈ సందర్భంగా పందికాళ్ళ మనీ మాట్లాడుతూ రైతు రక్షణ వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఏలూరులో జరుగుతున్న రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చేసిన చట్టాలపై పోరాటానికి రైతాంగం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. విత్తన చట్టం నూతన ఎరువుల విధానం విద్యుత్ చట్టం మార్కెటింగ్ చట్టం వంటి అనేక రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ నల్ల చట్టాలు రైతాంగానికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు ఈ చట్టాలు వలన రైతాంగం మరింత తీవ్రంగా దెబ్బతింటారని అన్నారు రైల్వే కోడూరు ప్రాంతంలో విస్తారంగా మామిడి బొప్పాయి పంటలను పండిస్తున్నారని ఈ పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని నల్ల చట్టాలను రద్దుచేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఇంకా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కటారి శంకరయ్య జ్యోతి నాగేష్ రైతులు నారాయణ నరసింహులు చంద్ర సుధాకర్ ఓసూరయ్య సుబ్బనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ వర్సిటీలో సైబర్ నేరాల నివారణపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**– హాజరైన కర్టిన్ యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ శివరామన్ ఈశ్వరన్**





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్స్ మరియు సైబర్ నేరాల నివారణ అంశంపై ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మలేషియాలోని కర్టిన్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివరామన్ ఈశ్వరన్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందని, సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల విధానాలు మారుతున్నా యన్నారు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొ నేందుకు అధ్యాపకులు, పరిశో ధకులు, విద్యార్థులు ఎప్పటి కప్పుడు తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ,సైబర్ భద్రత రంగంలో తాజా పరిజ్ఞానం,పరిశోధన నైపుణ్యాలను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు .సమాచార భద్రత,డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ నేరాల దర్యాప్తు, గోప్యత పరిరక్షణ, మాల్వేర్ విశ్లేషణ,కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సైబర్ సెక్యూరిటీ,సురక్షిత కంప్యూ టింగ్ వ్యవస్థలు వంటి అత్యాధునిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సైబర్ భద్రతలో తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడంతో పాటు డిజిటల్ ఫోరెన్సిక్స్, నెట్వర్క్ సెక్యూరిటీ, క్రిప్టోగ్రఫీ, మాల్వేర్ విశ్లేషణ, బ్లాక్చైన్ సెక్యూ రిటీ, కృత్రిమ మేధస్సు ఆధారిత భద్రతా వ్యవస్థలు వంటి రంగాల్లో తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఎం.టెక్, పీహెచ్డీ విద్యా ర్థులకు పరిశోధనా అంశాల ఎంపిక,తుది సంవత్సరం ప్రాజెక్టుల రూపకల్పనలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్–స్కూల్ ఆఫ్ కంప్యూ టింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్త,విభాగాధిపతి డాక్టర్ బి.పెర్సిస్ అర్చన మొత్తం 46 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవదాయ భూముల అన్యాక్రాంతంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**- 49 ఎకరాల భూములను కాపాడాలని బాధితుల విజ్ఞప్తి**

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,మదనపల్లె నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం,ముష్టూరు పంచాయతీ పరిధిలోని దేవదాయ శాఖకు చెందిన సుమారు 49 ఎకరాల భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆరోపిస్తూ బాధితులు సోమవారం మదనపల్లె జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దామోదర్,లక్ష్మీనారాయణ,రెడ్డి మోహన్,రామ,శంకర్ మాట్లాడుతూ దేవదాయ శాఖకు చెందిన విలువైన భూములను కొందరు భూస్వాములు అక్రమంగా ఆక్రమించి సాగుచేస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ఈ భూముల విలువ కోట్ల రూపాయలు ఉంటుందని,దేవాలయాలకు రావాల్సిన ఆదాయం కూడా కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ముష్టూరు గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 585, 615,542/5,542/2,675,731,866/బి,868/2,1041,866–ఎ2,869/1,184,361 తదితర భూములు పాలేటమ్మ దేవస్థానం,నేల మల్లేశ్వరస్వామి ఆలయం,చెన్నకేశవస్వామి ఆలయం, సోమేశ్వరస్వామి ఆలయాలకు సంబంధించిన దేవదాయ భూములని తెలిపారు. ఈ భూముల ఆక్రమణ విషయాన్ని గతంలోనే దేవదాయ శాఖ అధికారుల దృష్టికి తీసు కెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.వెంటనే పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించి దేవదాయ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకు రావాలని కలెక్టర్‌ను కోరారు.అలాగే దేవాలయ ఆస్తులను పరిరక్షించి,ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# పీలేరు రాజీవ్ నగర్ కాలనీలో జోరుగా ఎస్ ఐ ఆర్ సర్వే

**-ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల సేకరణ-ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి**

పీలేరు (ప్రజాసేమ) :

సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (౭×=) కార్యక్రమంలో భాగంగా పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో సోమవారం బీఎల్ఓలు జనార్ధన్, రాము ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ఇతర సవరణలకు సంబంధించిన వివరాలను నమోదు చేశారు. ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టారు.సర్వే సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షౌకత్ అలీ, తెలుగుదేశం పార్టీ నాయకుడు యర్ర శీను తదితరులు పాల్గొని సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బీఎల్ఓలు పారదర్శకంగా సర్వే నిర్వహిస్తున్న తీరును వారు అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలు బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించి, అవసరమైన ధ్రువపత్రాలు, వివరాలను సమయానికి అందించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యిందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే బీఎల్ఓల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటరు జాబితా సక్రమంగా రూపొందితేనే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని పేర్కొన్నారు.



# వాల్మీకుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టరుకు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి/బోయ సంఘం వినతి**

మదనపల్లె (ప్రజా సీమ) :

వాల్మీకి /బోయ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి సంక్షేమ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ ద్వారా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి/బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగినేని గోవిందుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ వాల్మీకి/బోయ సమాజానికి చెందిన లక్షలాది కుటుంబాలు ఏపీలో నివసిస్తూ ఎస్టీ హోదా కోల్పోయి,విద్య, ఉపాధి,రాజకీయ ప్రాతినిధ్యం,సంక్షేమ పథకాల అమలులో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి/బోయ జనాభా మొత్తం 24లక్షల 87 వేల మందికిపైగా వున్నారని గుర్తు చేశారు. వాల్మీకి యువతకు ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా పునరుద్ధరణ చేయాలని,ఎపిలో మైదాన ప్రాంతంలో వాల్మీకి బోయలకు రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని,కావున వాల్మీకి బోయలు కోల్పోయిన రాజ్యాంగ హక్కులు,సంక్షేమ,అభివృద్ధి,సాధికారత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వాల్మీకి నిరుద్యోగుల కోసం ఆర్మీ లేదా సెక్యూరిటీ రెజిమెంట్,వాల్మీకి కార్పొరేషనుకి నిధులు,విద్య,ఉపాధి అవకాశాలు,వాల్మీకి బోయల జన గణన,అయిదేళ్ళు ఏ నేరం చేయని వారిపై ఉన్న రౌడీ షీట్ కేసులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు నాగినేని గోవిందు,రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాసరితెట్టు చిన్నరెడ్డి,అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు కొత్తూరు చిన్నరెడ్డి,మదనపల్లె టౌన్ ప్రెసిడెంట్ బుర్రా లక్ష్మి,వాల్మీకి పోరాట సంఘం అధ్యక్షులు బొమ్మనపల్లి లక్ష్మన్నలు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ఆకేపాడు భూ కబ్జాల పై బహిరంగ చర్చకు సిద్ధమా?

**ప్రభుత్వ భూములు ఎవరి జాగీరు,, ప్రభుత్వ భూములు అంటే,, ప్రభుత్వ పెద్దల భూములు కాదు**

**అవి ప్రజల ఆస్తి,, ప్రభుత్వ పెద్దలు కేవలం సంరక్షకులు మాత్రమే.**

**ప్రభుత్వ భూములన్నీ తమవే అంటూ అప్పనంగా ఆక్రమించి అమ్మేసిన వైకాపా పెద్దలు.**

**వైకాపా నేతల నుంచి ప్రభుత్వ భూములను కొనొద్దంటూ ప్రజలకు చమర్తి విజ్ఞప్తి.**

**వైసీపీ దోపిడి కోసం ప్రాంతాన్ని నాశనం చేస్తారా?**

రాజంపేట,మేజర్ న్యూస్

ప్రభుత్వ భూమికి ఎవడి జాగీరు కాదని, ప్రభుత్వ భూములు అంటే ప్రభుత్వం లో ఉండే నాయకుల భూములని వైసీపీ నాయకులు యదేచ్ఛగా కబ్జాలకు పాల్పడి అమ్ముకొని సొమ్ముచేసుకుంటూ వేల ఎకరాలకు కంచె వేసి ఆక్రమించు కున్నారని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ స్వార్థం కోసం,ఆక్రమించిన భూములు ఎక్కడ పోతాయో అని వైసీపీ నాయకులు ప్రాంత అభివృద్ధి మరచి జిల్లా కేంద్రాన్ని,మెడికల్ కాలేజీ నీ,ఇతర పరిశ్రమలను కూడా ఇక్కడికి రాకుండా అడ్డుకున్నారని, వైసీపీ నాయకులు అమ్మే భూములు కొని ప్రజలు మోసపోవద్దని, ఇలాంటి దోపిడి దారుల నిజస్వరూపాన్ని ప్రజలు ఇప్పటికైనా గమనించాలనీ, వేల ఎకరాలు భూ దోపిడి చేసిన చరిత్ర వైకాపా నాయకులదే అని,రాజంపేట ప్రాంతం అభివృద్ధి అయితే భూ దోపిడి సాధ్యం కాదు అనే జిల్లా కేంద్రాన్ని,మెడికల్ కాలేజీ నీ,పరిశ్రమకు ఇక్కడికి రాకుండా వైసిపి నాయకులు అడ్డుకున్నారనీ, కూటమి ప్రభుత్వం రాగానే భూ దొంగల అసలు రంగు ఒక్కొక్కటిగా బయట పడుతోందనీ, ప్రభుత్వ భూములు ఎవడి అబ్బా సొత్తు అని దోచుకొని, కంచెలు వేసి,ఎస్టేట్ లు నిర్మించారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.మీ దోపిడి కి అమాయక దళితులను పావులుగా వాడుకుంటున్నారనీ, వైకాపా నాయకుల రాజకీయం అంతా భూ దోపిడి,అక్రమ సంపాదన,అవినీతి తప్ప ఇంక ఏమి లేదనీ, భూ దోపిడి చేసి దొరికినా నిస్సిగ్గుగా వైకాపా నాయకులు మాట్లాడు తున్నారనీ, అధికారం అడ్డం పెట్టుకొని వేల ఎకరాలు దోచేశారనీ, దోచుకున్న ప్రతి ఎకరా ను స్వాధీనం చేసుకొని, కూటమి ప్రభుత్వ హాయంలో పేదలకు పంచుతామన్నారు. అవినీతి పరులకు ఓట్లు వేస్తే దోపిడి ఎలా ఉంటుందో వైసీపీ నాయ కులను చూస్తే తెలుస్తుందనీ,రాజంపేట నియోజకవర్గం పరిశ్రమలకు, జిల్లా కేంద్రానికి,విద్యా సంస్థలకు కేటాయించేందుకు అనువైన ప్రభుత్వ భూములు ఉన్నాయనీ, అయితే ఆ భూము లన్నీ రాజకీయ ముసుగులో అమాయకులను అడ్డుపెట్టుకొని వైసీపీ నాయకుల కబంధ హస్తాల్లో ఉన్నాయనీ, ఆకేపాటికి చిత్తశుద్ధి ఉంటే దోచుకున్న భూములను స్వచ్ఛంధంగా తిరిగి ఇచ్చేసి పదవికి రాజీనామా చెయ్యాలనీ,ఎంతో మంది భూములను అక్రమంగా లాక్కొని ఆకేపాడు లో ఆకేపాటి అమాయకుల పొట్ట కొట్టారనీ,ఆకేపాటి కి ప్రాంత అభివృద్ధి కంటే దోపిడి,దౌర్జన్యాలు అంటేనే ఎంతో మక్కువనీ, ఆకేపాడు ప్రాంతంలో భూ దోపిడిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.అమాయకుల పేరు చెప్పి అక్రమాలు చేస్తే పుట్టగతులుండవనీ, ప్రజలే మిమ్మల్ని తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయనీ, దోపిడి దొంగల కోసం కూటమి ప్రభుత్వం లో జెసిబిలు ఎల్లప్పుడూ పనిచేస్తాయి ఆకేపాటి భూ కబ్జాలపై చమర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు, వైస్ చైర్మన్ చంగల్ రాయుడు, సొసైటీ చైర్మన్ ములుగురు సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడగల కుమార్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు. పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీం తదితరులు పాల్గొన్నారు.




# పిజిఆర్ఎస్ సమస్యలను సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి

**- అధికారులకు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సూచనలు**

మదనపల్లె (ప్రజా సీమ) :

నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జేసీతోపాటు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్డిసి మాధవ కృష్ణారెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధి కారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీ దారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు,బియాండ్ ఎస్ఎల్ఏ,రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 332 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పుల్లంపేటలో కాంగ్రెస్ బీఎల్ఏలకు శిక్షణ

**- ప్రతి ఓటును కాపాడాలని పిలుపు**

పుల్లంపేట (ప్రజా సీమన్యూస్):

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కోసం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జి గోశాల దేవి, కాంగ్రెస్ నాయకుడు సిగమాల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గ బీఎల్ఏగా తనపై నమ్మకం ఉంచి నియమించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ వైఎస్ షర్మిలా రెడ్డి, రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఐదు మండలాల అధ్యక్షులకు బీఎల్ఏ--2 ఫారాలు అందజేశారు. ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా బీఎల్ఓలతో సమన్వయం చేసుకుని ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా కృషి చేయాలని శాంతయ్య పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రతి ఓటు అత్యంత కీలకమని, ఓటు హక్కును పరిరక్షించడం బీఎల్ఏల ప్రధాన బాధ్యత అని అన్నారు. నియోజకవర్గంలోని సుమారు 250 పోలింగ్ బూత్‌లలో బీఎల్ఏలు సమర్థవంతంగా పనిచేసి ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఫారం--6, ఫారం--7తో పాటు ఇతర దరఖాస్తు విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ అయిన వారికి ప్రీ-ఫిల్డ్ ఫారాలు అందుతాయని, వారు ఫోటో అతికించి సంతకం చేసి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని వివరించారు. ఓటర్ల జాబితా ఖరారయ్యే వరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కూడా శాంతయ్య స్పందించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామని ప్రకటించిన హామీ, 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాలమురళీకృష్ణ, పుల్లంపేట యూత్ కాంగ్రెస్ నాయకుడు సిగమాల రవి తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**-సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ -మండల బిజెపి అధ్యక్షులు సుబ్రమణ్యం**






సిద్ధవటం (ప్రజా సీమ)

బి.జె.పి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న కార్యక్రమం "జనతా వారధి" లో భాగంగా కడప జిల్లా కలెక్టరేట్ సభా భవనం నందు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా సిద్ధవటం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఖాళీగా ఉన్న కాన్పుల విభాగంలోని గైనకాలజిస్ట్ డాక్టర్ గారిని నియమించ వలసిందిగా కలెక్టర్ గారిని కోరడమైనది. ఈ హాస్పిటలకు అనుసంధానంగా అట్లూరు, సిద్ధవటం, ఒంటిమిట్ట, మొదలకు గ్రామ ల నుండి ఎక్కువగా గర్భిణీ మరియు గ్రా.టి.జ మహిళలు స్కానింగ్ నిమిత్తము, కాన్పుల నిమిత్తము ఎక్కువగా వస్తూ ఉన్నారని, కానీ గైనకాలజిస్ట్ డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నారని వారికి వివరించడం జరిగింది. దీనికి కలెక్టర్ గారు వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారికి సమస్యను వివరించడం జరిగింది. సమస్య విన్న ఈ అధికారి వెంటనే హాస్పిటల్ నందు గైనకాలజిస్ట్ డాక్టర్ని నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాతో పాటు బిజెపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు శ్రీమతి పద్మావతి మేడం గారు, కడప జిల్లా బిజెపి పార్టీ జనతా వారధి కన్వీనర్ శ్రీ జీ.ఎస్టీ లక్ష్మణరావు గారు, సిద్ధపటం మండలం బిజెపి సీనియర్ నాయకులు మరియు మండల ప్రధాన కార్యదర్శి శ్రీ కాకర్ల భాస్కర్ రెడ్డి గారు మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నిత్య పూజ స్వామి కోనలో హుండీలను లెక్కింపు

సిద్ధవటం (ప్రజా సీమ)

దేవాదాయ ధర్మాదాయ శాఖ:-శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, వంతాటిపల్లి గ్రామం, సిద్ధవటం మండలం కడప జిల్లా కు సంబంధించి సోమవారం హుండీలను లెక్కించగా 80,267/-ఆదాయం వచ్చింది. ఆలాగే వెండి 80 గ్రాముల 940 మిల్లీ గ్రాములు, బంగారు 2 గ్రాముల 410 మిల్లీ గ్రాములు వచ్చినది.(ఈ ఆదాయం 25.05.2026 నుండి 29.06.2026 వరకు) ఈ కార్యక్రమం లో రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్ధన్, ఆలయ కార్యనిర్వహణాధికారి పి. సురేష్ కుమార్ రెడ్డి, చైర్మన్ జె.రాజేంద్ర ప్రసాద్, అర్చకులు సుబ్రమణ్యం శర్మ, సిబ్బంది చంద్ర,వంతాటి పల్లి గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.




# బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చొరవ చూపండి

**- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశం**

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని,బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.వృద్ధులు,మహిళలు మరియు దివ్యాంగుల నుంచి వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి,నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు.దూరాభారం తగ్గించేందుకు,ప్రజలు తమ పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్లలోనే నిర్భయంగా ఫిర్యాదులు సమర్పించవచ్చని స్పష్టం చేశారు.స్థానికంగా అందే ఫిర్యాదులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి,చట్టపరంగా త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.



# రెడ్డిపల్లి రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని యువతి మృతి

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:



తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని ఓ యువతి మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది.స్థానికుల సమా చారం మేరకు రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సుమారు 20 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన యువతి ట్రాక్‌పై రక్తపు గాయాలతో మృతి చెందిన స్థితిలో కనిపించింది. మృతురాలి వివరాలు ఇంకా తెలియ రాలేదని పోలీసులు తెలిపారు.ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా, రైలు నుంచి జారిపడటమా, లేక ఆత్మహత్య చేసుకుందా అనే కోణాల్లో రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. అయితే ఇంత చిన్న వయస్సులో ఉన్న యువతి మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి గుర్తింపు, మరణానికి గల అసలు కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలనున్నాయి.

# మైనర్ బాలికను గృహనిర్బంధం చేశారని ఆరోపణ

## -ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తల్లి డిమాండ్

## -జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన శిరీష

కలకడ ప్రజాసీమ :

అన్నమయ్య జిల్లా కలకడ మండలానికి చెందిన తన 12 ఏళ్ల కుమార్తెను అక్రమంగా గృహనిర్బంధంలో ఉంచారని ఆరోపిస్తూ, బాధ్యులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లి ఆవుల శిరీష డిమాండ్ చేశారు. సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఆమె, జూన్ 13న తాను పని నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో తన అత్త శారదమ్మ, మామ ఫీరయ్య తన కుమార్తెను ఇంట్లో నిర్బంధించారని ఆరోపించారు. ఈ ఘటనతో తన కుమార్తె తీవ్ర భయాందోళనలకు, మానసిక వేదనకు గురైందని తెలిపారు. ఈ విషయమై జూన్ 13నే కలకడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని శిరీష ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలిక భద్రత, హక్కులకు సంబంధించిన సున్నితమైన అంశంలో పోలీసులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ ఘటనను కేవలం కుటుంబ వివాదంగా కాకుండా, మైనర్ బాలిక హక్కులు, భద్రత, సంక్షేమానికి సంబంధించిన అంశంగా పరిగణించి నిష్పాక్షికంగా పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే పోలీసుల స్పందనపై విచారణ జరిపించి, తనకు మరియు తన కుమార్తెకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



# ఎన్ సిసి వల్ల అనేక ప్రయోజనాలు

రాజంపేట(ప్రజా సీమ)

ఎన్ సిసి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఎన్ సిసి కడప కల్నల్ ఎన్.సత్యనారాయణ మూర్తి తెలిపారు. రాజంపేట పట్టణంలోని రాజు హై స్కూల్ బ్రాంచ్-1లో సోమవారం ఎన్ సిసి సెలక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సెలక్షన్స్ లో విద్యార్థులకు లాంగ్ జంప్, హై జంప్, పరుగు పందెం నిర్వహించడంతో పాటు విద్యార్థుల ఎత్తు, విద్యలో తెలివితేటలు వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని విద్యార్థులను ఎన్ సిసికి ఎంపిక చేసుకున్నారు. 2026-2027 విద్యా సంవత్సరంకు సంబంధించి రాజు హై స్కూల్ కు చెందిన 50 మంది విద్యార్థులు ఎన్ సిసి కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కల్నల్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఎన్ సీసీ వల్ల ప్రధానంగా విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుంది తెలిపారు. క్రమశిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. అలాగే శరీర దృఢత్వం, మానసికోల్లా సానికి ఎన్ సిసి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వీటన్నిటితో పాటు విద్య, వివిధ ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. అందువల్ల ఎన్ సిసికి ఎంపికైన విద్యార్థులు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, శేషారెడ్డి, ఎస్ ఎంబి అనీల్ కుమార్, బీ హెచ్ఎం బాలకృష్ణ, సీహెచ్ఎం యమనప్ప, హెచ్ఏవీ శశికుమార్, సిటీ ఓ లు వందన్, అశోక్, రామ్మూర్తి, జె ఏ ఓ రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.





# జూలై 2న ట్రాఫిక్ డైవర్షన్లు

## - తిరుపతి జిల్లా పోలీసుల కీలక ప్రకటన.

రైల్వే కోడూరు (ప్రజా సీమ ):



తిరుపతి జిల్లా పోలీసు శాఖ, ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ ఆధ్వర్యంలో జూలై 2, 2026న ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్లు అమల్లో ఉంటాయని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రుల మంగంపేట పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ట్రాఫిక్ డైవర్షన్లు ఇలా ఉన్నాయి:

తిరుపతి ⇐డప రైల్వే కోడూరు సర్కిల్ చిట్వేలి బెస్తపల్లి రాజంపేట సర్కిల్ కడప

కడప-తిరుపతి రాజంపేట సర్కిల్ బెస్తపల్లి చిట్వేలి రైల్వే కోడూరు తిరుపతి.

పుల్లంపేట వైపు నుంచి వచ్చే వాహనాలు ఓబులవారిపల్లి క్రాస్ చిన్న ఓరంపాడు వైకోట మార్గం ద్వారా గమ్యస్థానాలకు వెళ్లాలి.

పోలీసుల విజ్ఞప్తి:

ట్రాఫిక్ డైవర్షన్లను తప్పనిసరిగా పాటించండి. ప్రయాణాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించండి. విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసుల సూచనలను అనుసరించండి. అత్యవసర సేవల వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రజల సహకారంతో ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించవచ్చని తిరుపతి జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# తంబళ్లపల్లి మల్లయ్యకొండలో మైనింగ్ అంటూ వైకాపా అసత్య ప్రచారం





## - భక్తులు,ప్రజల మనోభావాలను అధిక ప్రాధాన్యత

## - ఎమ్మెల్యేలు కిషోర్ కుమార్ రెడ్డి,షాజహాన్ బాషా స్పష్టం

## - శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నేతలు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రసిద్ధి గాంచిన మల్లయ్య కొండ,సాదుకొండ, ఇనుము కొండలలో ఇనుప ఖనిజాల కోసం తవ్వకాలు జరుపుతున్నారని, ప్రభుత్వం ఏదో చేసేస్తోందని తంబళ్లపల్లి వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,వైసీపీ నాయకులు ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆరోపించారు. సోమవారం తంబళ్లపల్లి మండలం మల్లయ్య కొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో పాటు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఫర్వీన్ తాజ్,సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్,మల్ రెడ్డి కొండ్రెడ్డి,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, గుత్తికొండ త్యాగరాజు, కట్టా దొరస్వామి నాయుడు, గండికోట గణేష్ బాబు ఇతర ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మల్లయ్య కొండ అంటే మాప్రాంత ప్రజలకు పవిత్రమైన దైవక్షేత్రమని, ఇక్కడ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని వైసీపీ నేతలు కావాలని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడటమే వారి పని విమర్శించారు. అలాంటిది ఏదీ జరగడం లేదని, జరగనివ్వమని స్పష్టం చేశారు. గతంలో 2011లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తవ్వకాల కోసం ప్రచారం జరగడంతో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దఎత్తున ఉద్యమం చేపట్టారని ఆయన గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడుకు విమర్శించే అర్హత మీకు లేదని ఆయన హెచ్చరించారు. జనవరి నెల 22వ తేదీ 2024 సంవత్సరంలో ఎర్రకొండకు టెండర్లు పిలిచింది వైసీపీ ప్రభుత్వమేనని మళ్లీ ప్రభుత్వంపైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి ప్రయత్నాలు మాను కోవాలని హెచ్చరించారు. భక్తులు, ప్రజల మనో భావాలు దెబ్బ తినకుండా చూడాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,అదే మా కర్తవ్యమన్నారు. ఈ కొండ,ఈ గుడి మా ప్రజల విశ్వాసం. ఆ విశ్వాసాన్ని కాపాడటం మా బాధ్యత అన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు, వైసీపీ రెచ్చగొట్టే మాటలకు లోనుకావొద్దని, ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో కొండలను, గుట్టలను కొల్లగొట్టిన వారే ఇప్పుడు దొంగే దొంగ అన్నట్టు మాట్లాడటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తులను,దేవుళ్ల మాన్యాలను కంటికి రెప్పలా కాపాడుతుందని తేల్చిచెప్పారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు దైవ సంబంధిత అంశాలను రాజకీయాలకు లాగొద్దని హితవు పలికారు.

# బీవైఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ

## – ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి





మదనపల్లె (ప్రజా సీమ) :

అమ్మచెరువు మిట్ట నందు గల మున్సిపల్ హైస్కూల్ లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బహుజన యువసేన ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా నోట్‌బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేశారు. బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యా శాఖ అధికారి (ఎంఈఓ) ప్రభాకర్ రెడ్డి,విశిష్ట అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తూ బహుజన యువసేన ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయమన్నారు. అనంతరం హెచ్ఎం శ్రీనివాసులు మాట్లా డుతూ విద్యార్థులు ఈ వస్తువులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతోనే మా సంస్థ తరఫున ఈ చిన్న సహాయం అందిస్తున్నామని,ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి దండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు. రాబోయే రోజుల్లో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.?ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,బహుజన యువసేన ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన సాధ్యం

## - తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి







ప్రజా సీమ : తిరుపతి.

ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపు. చిన్నారుల భవిష్యత్తుకు భద్రత చేకూర్చే లక్ష్యంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఉదయం ప్రారంభమైంది. తిరుపతి యం ఆర్ పల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ వేడుకలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా.డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొని,చిన్న పిల్లలకు స్వయం గా పోలియో చుక్కలు వేశారు. ఏపీ వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు,మున్సిపల్ కమిషనర్ శారద దేవి, తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహా యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం, తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు,జిల్లా వైద్యాధికారులు, మున్సిపల్ అధికారులు,కూటమి నాయకులు, స్థానికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణానికి, రాబోయే తరాలను పోలియో మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవడానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనదని తెలిపారు. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్క చిన్నారికి తల్లిదండ్రులు బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి, పిల్లల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.

ప్రజాసీమ

# కబ్జాదారుల నుండి మా ఇంటి స్థలాలను కాపాడండి

## – జిల్లా కలెక్టరుకి పీలేరు ఆర్టీసీ ఉద్యోగుల వినతి

మదనపల్లె (ప్రజా సీమ) :



మా స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడాలని ఏపీఎస్ఆర్టీసీ అన్నమయ్య జిల్లా పీలేరు డిపో ఉద్యోగులు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టరుకి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ పీలేరు డిపో అప్పటి అసిస్టెంట్ మేనేజర్ డి.రామచంద్ర నాయుడు మరియు 16 మంది యూనియన్ నాయకులు కలిసి ఏపీఎస్ ఆర్టీసీ హౌసింగ్ సొసైటీ రిజిస్టర్ నెంబర్ 246/13 సొసైటీ ఏర్పాటు చేశామని నమ్మించి 480 మంది ఉద్యోగులు ఒక్కొక్కరి వద్ద నుండి 40 వేల చొప్పున రూ.1.91 కోట్లు వసూలు చేశారన్నారు.ఆ నగదుతో పీలేరు ఎర్రగుంటపల్లి గ్రామం నెట్టిబండ నందు కొంతమంది రైతులు మరియు ఇతరుల వద్ద మొత్తము 19 ఎకరాల 30 సెంట్లు డీకేటి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.ఈ భూములు డికేటి కావడంతో ఇళ్ల స్థలాలు మంజూరు జాప్యం అయినందున ఉద్యోగులకు అనుమానం వచ్చి దీనిపై ఆరా తీయగా వీరు భూములు తక్కువ ధరకి కొని ఎక్కువ ధరకు రాసుకున్న విషయం బయటపడిందన్నారు.ఈ విషయంపై ఆర్టీసీపై అధికారులకు పిర్యాదు చేయగా,ఆర్టీసీ అధికారులు పట్టించుకోలేదని,దీంతో ఆర్టీసీ ఉద్యోగులు పీలేరు పోలీస్ స్టేషనులో ఎఫ్ఐఆర్ (ఎఫ్.ఐ.ఆర్) నెంబర్ 220/16 కేసు నమోదై,కోర్టులో కేసు నడుస్తోందన్నారు.కావున పై విషయాలను పరిశీలించి మా ఇళ్ల స్థలలాలను కొంత మంది కబ్జాదారులు కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్నారని,ఈ భూములను ఉద్యోగులు అప్పులు చేసి,బంగారం తాకట్టు పెట్టి కొనుగోలు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారులు మా భూములు పరిశీలించి సర్వే చేయించి,కబ్జాదారుల నుండి మా స్థలాలను కాపాడి మాకు తగిన న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా మమ్మల్ని మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కురుబ/కురమ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

## - అధ్యక్ష,కార్యదర్శులుగా బత్తె మల్లికార్జున,రామచంద్రలు నియామకం

మదనపల్లె (ప్రజా సీమ) :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్య జిల్లా, పెద్దమండ్యం మండల కురుబ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల అధ్యక్షుడుగా మల్లికార్జున,గౌరవ అధ్యక్షుడు కృష్ణప్ప, కార్యదర్శి రామచంద్ర, కోశాధికారి బి.మల్లయ్య, ఉపాధ్యక్షులుగా రామాంజులు, మస్తాన్, సి.మల్లి కార్జున, సంయుక్త కార్యదర్శులుగా కె.నరేష్, బి.సాంబ,యువజన అధ్యక్షుడు సి.చైతన్య కుమార్, యువజన ఉపాధ్యక్షులుగా బి.వీరంజనేయులు, హరికృష్ణ,బి.మణికంఠ, ప్రధాన కార్య దర్శిగా లోకేష్, సంయుక్త కార్యదర్శి కె.మహేష్,కోశాధికారి కె.సాయిప్రకాష్ తది తరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యకమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపా ధ్యక్షుడు గౌని లక్ష్మన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురుబల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ కురువ సంఘం ముందుంటుం దన్నారు. క్షేత్రస్థాయిలో సంఘాన్ని బలోపేతం చేయడానికి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. కురవ సంఘం బలోపేతానికి నూతన కమిటీలు అంకితభావంతో పని చేయాలని సూచించారు.అనంతరం మండల నూతన అధ్యక్షుడు బత్తె మల్లికార్జున మాట్లా డుతూ తనపై నమ్మకంతో కురవ సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నా నన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి కురబల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుడి నాగరాజ,ఉపాధ్యాయుడు కె.వి రమణ,గ్రామపెద్దలు,కురబకుల బంధువులు పాల్గొన్నారు.



# ధరల పతనంతో టమోటా రైతుల కష్టాలు వర్ణనాతీతం

## - కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలను ఆదుకోవాలి- కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి డిమాండ్

మదనపల్లె (ప్రజా సీమ) :





టమోటా పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కిసాన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ,కిసాన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు నీలం రమేష్ సూచనలు మేరకు సింగం రామకృష్ణారెడ్డి సోమవారం తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,అంగళ్లు ప్రాంతంలో రైతులు పండించిన పంట పొలాలను పరిశీలించారు.ముఖ్యంగా రైతులు సాగుచేసిన టమాటా పంటను పరిశీలించి,రైతుల కష్టాలను తెలుసుకున్నారు.గత 20 రోజులుగా రైతులు సాగు చేసిన టమోటా పంటకు ధరలు లేనందున తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరా నేలలో టమోటా సాగు చేయాలంటే రైతుకు కనీసం రూ. 2 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని తెలిపారు.తీవ్రమైన ఎండాకాలంలో అష్టకష్టాలు పడి నాటిన టమోటా పంట ప్రస్తుతం దిగుబడి వస్తుందని చెప్పారు.కిలో టమోటా ధర రూ.20కిపైగా అమ్మితేనే చేతికి డబ్బులు వస్తాయని,అంతకంటే తక్కువ ధర పలికితే పెట్టుబడి కూడా రాదని తెలియజేశారు.ప్రస్తుతం సీజన్ ప్రారంభం అయిందని,ఇలాంటి సమయంలో ధరలు లేకపోవడం దురదృష్టకరమన్నారు.అన్నమయ్య జిల్లాలో ఎక్కడ చూసినా రైతులు టమోటా పంటను సాగుచేశారని,ధరలు లేనందున పొలాల్లోనే కాయలను కోతకోయకుండా వదిలివేస్తున్నట్లు చెప్పారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే రైతులకు అంతా మేలు జరుగుతుందని,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రైతులను విజ్ఞప్తి చేశారు.

# సహకార వారోత్సవాలు విజయవంతం చేద్దాం

## సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ నాయుడు

సిద్ధవటం( ప్రజా సీమ)

ప్రత్యేక సహకార వారోత్సవాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం కో-ఆపరేటివ్ సహకార బ్యాంకులో ఆయన సోమవారం రచ్చబండ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వారం రోజులు పాటు జరిగే వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటడం, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో అవగాహన వైద్య శిబిరాలు ఆర్థిక విజ్ఞానం, సుస్థిర, సహజ అభివృద్ధి, మరియు సభ్యులకు సాంకేతిక శిక్షణపై దృష్టి ప్లాస్టిక్ నిర్మూలన మరియు ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టం పై అవగాహన కార్యక్రమాలు ఒంటి కార్యక్రమాలు సూచించిన తేదీలలో కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని పేర్కొన్నారు అనంతరం కో-ఆపరేటివ్ బ్యాంకు ఆవరణంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ దశరథ నాయుడు సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, ఎస్బిఎల్ సిఓ, శ్రీధర్ సీనియర్ ఇన్స్పెక్టర్ అమీర్ సాహెబ్ సి ఓ, సుకూర్ భాష రైతులు పాల్గొన్నారు





# బంగారు పతక విజేత శశిధర్ నాయుడుకి అభినందనల వెల్లువ

## - ఘనంగా సన్మానించిన కంచర్ల శ్రీనివాసులు నాయుడు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నేత సీడ్స్ మల్లికార్జున నాయుడు కుమారుడు కొపూరి శశిధర నాయుడు హైదరాబాద్ యూనివర్సిటీ జరిగిన రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రేంజ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి 26వ రైఫిల్ షూటింగ్ ఓపెన్ సైట్ 50 మీటర్లు రైఫిల్ షూటింగ్లో గోల్డ్ మెడల్ సాధించిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలోని నిమ్మలపల్లి సర్కిల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రక్షణ దళాల రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ రమణ నాయుడు,ఆర్జే వెంకటేష్,రాటకొండ మధు బాబు,లారీ సుధాకర్ నాయుడు,కొణిదెల నారాయణ,రెడ్డప్ప నాయుడు మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్,మాజీ సైనిక బృందం,తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఇతర పెద్దలు కలిసి శశిధర్ నాయుడు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో ప్రతిభ కనపరిచి శశిధర్ నాయుడు బంగారు పతకం కైవసం చేసుకోవడం మదనపల్లికే గర్వకారణమన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జాతీయస్థాయి రైఫిల్ షూటింగులో రాణించి మరిన్ని బంగారు పతకాలు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.





# 43 ఏళ్ల విశిష్ట సేవలకు ఘన సన్మానం..

## హెల్త్ ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ దేవిరెడ్డి రమణమ్మకు ఘన వీడ్కోలు

కడప జూన్ 29 (ప్రజాసీమ):



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో (పిఓడిటి)విభాగంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న దేవిరెడ్డి రమణమ్మ మంగళవారం (జూన్ 30) పదవీ విరమణ పొందనున్న సందర్భంగా సోమవారం కడప పట్టణంలోని ఐఎంఏ హాలులో ఘన సన్మాన సభ నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖలో సుమారు 43 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన రమణమ్మ తన ఉద్యోగ జీవితంలో అంచెలంచెలుగా పదో న్నతులు పొందుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రామిరెడ్డి మాట్లాడుతూ, రమణమ్మ వైద్యశాఖకు అంకితభావంతో సేవలందించిన ఆదర్శ ఉద్యోగినిగా నిలిచారని పేర్కొన్నారు. గుంటూరుకు పదోన్నతిపై వెళ్లిన డాక్టర్ కె. నాగరాజు మాట్లాడుతూ, ఆమె ఎంతో విధేయత, నిజాయితీ, కృషితో పనిచేసి అనేక ప్రశంసాపత్రాలు అందుకున్నారని తెలిపారు. రిటైర్డ్ మాస్ మీడియా అధికారి నవాజ్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో రమణమ్మ విశేష పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ మాస్ మీడియా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆమె ప్రతి బాధ్యతను సవాల్గా స్వీకరించి, 43 ఏళ్ల సర్వీసులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్, ఆర్బీఎస్కే కోఆర్డినేటర్ డాక్టర్ ఆరిపుల్లా, ఏవో విజయభాస్కర్, వివిధ జిల్లాల సహోద్యోగులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని రమణమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

# యుద్ధ ప్రాతిపదికన ఎన్నిమరేషన్ పత్రాలు ఓటర్లకు అందజేస్తున్న వైఎస్సార్టియుసి నాయకులు సింగమాల సతీష్ రెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజా సీమ)



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలం మంగంపేట లోన్ ఏపీఎండీసీ విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయి వేరు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్స్ పంపిణీ చేసిన వైయస్సార్ టియూసీ నాయకులు సింగమాల సతీష్ రెడ్డి(రామచంద్ర రెడ్డి), రామకృష్ణ (అగ్రహారం). ఈ ప్రతిరోజు బిఎల్ఓ లతో సమన్వయం చేసుకుంటూ మిగిలిన ఎన్యూ మరేషను పత్రాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలాగా ఇన్నిమరేషన్ ఫారమ్స్ అన్ని పంపిణీ చేసి తిరిగి ఫారమ్స్ స్వాధీనం చేసుకుని బి ఎల్ వో లకు అందజేసి అప్లోడ్ చేయించడం జరుగుతుందని సతీష్ రెడ్డి తెలిపారు.

ప్రజాసీమ

# మెగా కార్పొరేట్ క్రికెట్ టి20 లీగ్ - 2026

## ముఖ్య అతిథిగా హాజరైన తుడా చైర్మన్ డా.డాలర్స్ దివాకర్ రెడ్డి







**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి నగరంలోని ప్రముఖ ఎస్.వి. యూనివర్సిటీ స్టేడియంలో మెగా కార్పొరేట్ క్రికెట్ టి20 లీగ్ - 2026" 9వ ఎడిషన్ టోర్నమెంట్ ప్రారంభమైంది. జూన్ 28 నుండి జూలై 12 వరకు జరిగే టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా.డాలర్స్ దివాకర్ రెడ్డి,తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు విచ్చేశారు. ముందుగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు లీగ్ పోస్టర్‌ను ఆవిష్కరించి, క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుపతిలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల ఉద్యోగులు, నిపుణులు తమ బిజీ విధుల్లో ఉంటూనే క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. కార్పొరేట్ మరియు ప్రభుత్వ రంగ సంస్థలను ఒకే వేదికపైకి తెచ్చి 9వ ఎడిషన్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.

తిరుపతి నగరంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడానికి తాను తుడా చైర్మన్ గా ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహకులు, కూటమి నాయకులు, వివిధ వర్గాల చెందిన క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన రోజు వేడుకలు

**ప్రజా సీమ : తిరుపతి,రూరల్.**

చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర కండువాతో ఘనంగా సత్కరించి, పూలగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విజయాలతో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి, చంద్రగిరి మండల విద్యార్థి అధ్యక్షుడు వినోద్ కుమార్, రామచంద్రాపురం మండల విద్యార్థి అధ్యక్షుడు యశ్వత్ రెడ్డి, చిన్నగొట్టిగల్లు మండల విద్యార్థి అధ్యక్షుడు నక్క హరి, యెర్రావారిపాలెం మండల విద్యార్థి అధ్యక్షుడు శేష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## - ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదు - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

ఓబులవారి పల్లె మండలంలోని ముక్కవారిపల్లి పంచాయతీ వద్ద జూలై 2న వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్(వీబీజీ రాంజీ) పథకాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం ఉదయం ఓబులవారి పల్లె మండలంలోని ముక్కవారిపల్లి పంచాయతీ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించానున్న కార్యక్రమానికి సంబంధించి బహిరంగ సభ, హెలిప్యాడ్ ప్రాంతాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ఎం.రుపానంద రెడ్డి లతో కలసి పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వి.బి.జి.రామ్ జీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు జూలై 2 న గౌ,, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులుశివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన డానికి విచ్చేయుచున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 15 నుండి 20 వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వారి కోసం సీటింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ ప్లేస్‌లు, టాయిలెట్స్, త్రాగు నీరు, గ్యాలరీల ఏర్పాటు చేయాలని, సభావేదిక వద్ద నిరంతర విద్యుత్, మెడికల్ క్యాంపులు తదితర ఏర్పాట్లను సంబందిత అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఏర్పాట్లను కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ రూపానంద రెడ్డి, పంచాయతీ రాజ్ కమిషనర్ వారి టీమ్‌తో కలిసి స్వయంగా సమీక్షించారని రాబోయే రెండు రోజుల్లో మిగిలిన పనులన్నింటినీ పూర్తి స్థాయిలో చేపట్టి ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయ వంతం చేయడానికి కార్య చరణలను సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ శాండల్ టాస్క్ ఫోర్స్ ఏఎస్పీ కులశేఖర్, తిరుపతి ఏఎస్పీ శ్రీనివాస్, తిరుపతి ఆర్.డి.ఓ రాం మోహన్, డ్వామా పి.డి. మద్దిలేటి, డి.పి.ఓ సుశీలా దేవి, డి.ఆర్.డి.ఎ పి.డి శోభన్ బాబు, పంచాయతీరాజ్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్ & బి ఎస్.ఈ. రాజా నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాకు సమాచారం

# రేపు తిరుపతికి సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

**ప్రజా సీమ : తిరుపతి.**



సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బీవీ రాఘవులు తిరుపతికి రానున్నారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు దివంగత కామ్రేడ్ అవనిగడ్డ వీర వర్మ 84వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సులో "నేటి భారతం ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే సమకాలీన అంశంపై బీవీ రాఘవులు ప్రధానోపన్యాసం చేయనున్నారని తెలిపారు. ప్రస్తుత దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, యువజనులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వందవాసి నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం

**జిల్లా వ్యాప్తంగా అందిన 71 పిటిషన్ల స్వీకరణ.**

**ప్రతి ఫిర్యాదుపై ప్రాధాన్యతతో విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారం.**

**బాధితులకు సత్వర, పారదర్శక న్యాయం అందించడమే పోలీస్ శాఖ లక్ష్యమని వెల్లడి**

**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి మొత్తం 71 పిటిషన్లు స్వీకరించి, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల వినతులను ఓర్పుగా ప్రతి సమస్యను నిష్పక్షపాతంగా పరిశీలించి చట్టపరమైన చర్యలు వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రతి ఫిర్యాదుదారుడికి తగిన న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అందిన ప్రతి పిటిషన్‌ను వెంటనే సంబంధిత అధికారులకు పంపించి, ప్రాధాన్యత ఆధారంగా విచారణ పూర్తి చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు సత్వర, పారదర్శక, నిష్పక్షపాత న్యాయం అందించడమే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీ రమణ, పి.జి.ఆర్.ఎస్. సీఐ శ్రీ సుదర్శనరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 332 అర్జీలు : డి ఆర్ ఓ నరసింహులు

**ప్రజా సీమ : తిరుపతి కలెక్టరేట్.**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ కు వచ్చిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టీ పరిష్కార దిశగా కృషి చేయాలని డి ఆర్ ఓ నరసింహులు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్ భరత్ నాయక్ రోస్మండ్ తో కలిసి అర్జీ దారుల నుంచి అర్జీలను స్వీకరించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి డి ఆర్ ఓ వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ ఓ మాట్లాడుతూ.. పరిష్కారం కోసం వచ్చిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

**శాఖల వారీగా అందిన అర్జీలు వివరాలు**

రెవెన్యూ -178, దేవాదాయ శాఖ -34, పంచాయతీ రాజ్ -21, గురుకుల - 19, పోలీస్ శాఖ-16, రాజుత్రా- 11, విద్యాశాఖ -10, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ -6, నీటిపారుదల శాఖ -5, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్-4, వ్యవసాయ శాఖ -4, కుటుంబ సంక్షేమ శాఖ -4, విద్యుత్ శాఖ-3, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్-2, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ -2 సాంఘిక సంక్షేమ శాఖ-2, మత్స్యశాఖ -2, గృహ నిర్మాణ శాఖ - 2, టిడ్కో -1, తుడా -1, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు-1,, నైపుణ్య అభివృద్ధి -1, రిజిస్ట్రార్ జె ఎన్ టి యు - 1, గిరిజన సంక్షేమ శాఖ-1, గ్రామీణ అభివృద్ధి-1, మొత్తం 332 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇరుముడి కట్టు లిరికల్ వీడియో విడుదల

మాస్ మహారాజా రవితేజ హీరోగా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'ఇరుముడి' సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'ఇరుముడి కట్టు' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయ్యప్ప స్వామి భక్తి నేపథ్యంలో రూపొందిన ఈ గీతం భక్తి భావాలను మళ్లీ మళ్లీ గుర్తు చేసేలా ఉండటంతో సోషల్ మీడియాలో మంచి స్పందనను సొంతం చేసుకుంది. సోమవారం చిత్ర బృందం విడుదల చేసిన ఈ లిరికల్ వీడియోలో రవితేజ భక్తి పారవశ్యంలో మునిగిపోయిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ ప్రారంభమయ్యే ఈ పాట, చివరి వరకు భక్తి రసాన్ని కొనసాగిస్తూ శ్రోతలను అలరిస్తోంది. పాటలో అయ్యప్ప మాలధారణలో కనిపించిన రవితేజ, భక్తి భావాలతో నిండిన స్టెప్పులు వేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన లుక్, ఎక్స్‌ప్రెషన్స్, పాట చిత్రీకరణకు సంబంధించిన విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే సినిమాలో రెండు అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఉంటాయని ఆయన వెల్లడించారు.




# రెండు సినిమాలే అయినా ఎన్నో యుద్ధాలు చేశాం

## రాహుల్ సాంకృత్యాయన్‌కు విజయ్ బర్త్‌డే విషెస్

విజయ్ దేవరకొండ హీరోగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'రణబాలి'. నేడు రాహుల్ పుట్టినరోజు సందర్భంగా విజయ్ ఆయనకు విషెస్ చెప్పారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'టాక్సీవాలా'ను గుర్తుచేసుకున్నారు. టాక్సీవాలా' వచ్చి తొమ్మిదేళ్లు దాటింది. ఈ తొమ్మిదేళ్లలో మనమిద్దరం ఎన్నో విషయాల్లో ఎదిగాం. అర్థవంతమైన కథలు రాయాలి.. ప్రేక్షకులను అలరించాలనే నీ పట్టుదలలో.. నీ పాత్రకు ప్రాణం పోయాలనే నా తపనలో ఎలాంటి మార్పూ రాలేదు. మనం కలిసి చేసింది కేవలం రెండు సినిమాలే.. అయినా వాటి కోసం ఎన్నో యుద్ధాలు చేశాం. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం. అన్ని అడ్డంకుల మధ్య విడుదలైన మన మొదటి సినిమా. ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు రెండో చిత్రానికి కూడా నేను నీకు తోడుగా ఉన్నాను. మనం మళ్లీ ఆ ప్రేక్షకాదరణను పునరావృతం చేద్దాం. విజయాన్ని అందుకుందాం అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రాహుల్ సినిమాలో భాగమవడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు విజయ్ తెలిపారు. ఆయన పనితనాన్ని ప్రపంచం చూడబోతున్నందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. విజయ్ దేవరకొండకు జోడీగా రష్మిక నటిస్తోన్న ఈ సినిమా సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'రణబాలి' చిత్రం రూపొందుతోంది.










# వైజాగ్ వేదికగా నేడు లెనిన్ ట్రైలర్ విడుదల

అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది. చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు.

# మెగా ఫోన్ పట్టిన రామ్ పోతినేని

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన సినీ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం రాపో23' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రం రామ్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాగా నిలవనుంది. ఈ సినిమాతో రామ్ కేవలం హీరోగానే కాకుండా దర్శకుడిగా కూడా కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టడం విశేషం. ఇప్పటివరకు నటుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రామ్, ఈసారి మెగా ఫోన్ పట్టి దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. అంతేకాకుండా ఈ చిత్రానికి సంబంధించిన ఒరిజినల్ స్టోరీని కూడా స్వయంగా రామ్ రాసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో సంప్రదాయబద్ధంగా 'రాపో23' పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. నిర్మాత కృష్ణ పోతినేని స్క్రిప్ట్‌ను రామ్‌కు అందజేయగా, సీనియర్ నటుడు మురళీమోహన్ ముహూర్తపు షాట్‌కు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత పీవీ రవికిశోర్ క్లాప్ కొట్టగా, తొలి షాట్‌కు స్వయంగా రామ్ దర్శకత్వం వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైంది. రామ్‌తో పాటు ప్రధాన తారాగణం ఇప్పటికే సెట్స్‌లో జాయిన్ అయినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కృష్ణ పోతినేని నూతనంగా స్థాపించిన 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రామ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. నిర్మాణ విలువలు, సాంకేతిక నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.



# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మూవీ అరుదైన రికార్డు

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన కెరీర్‌లో అరుదైన డిజిటల్ మైలురాయిని అందుకున్నారు. పలువురు స్టార్ హీరోలకు కూడా సాధ్యం కాని ఘనతను ఆయన సొంతం చేసుకుని సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన 2017 యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జయ జానకి నాయక' హిందీ డబ్బింగ్ వెర్షన్ యూట్యూబ్‌లో ఏకంగా 1 బిలియన్ (100 కోట్ల) వ్యూస్ సాధించి సంచలనం సృష్టించింది. 'ఖుంఖార్' పేరుతో ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌లో విడుదలైన ఈ చిత్రం సంవత్సరాలు గడిచినా ప్రేక్షకాదరణను ఏమాత్రం కోల్పోలేదు. నెమ్మదిగా వ్యూస్ పెంచుకుంటూ వచ్చిన ఈ సినిమా ఇప్పుడు వంద కోట్ల వ్యూస్ మార్క్‌ను దాటడం విశేషం. దీంతో భారతీయ సినీ చరిత్రలో ఈ అరుదైన ఘనత సాధించిన చిత్రాల జాబితాలో చోటు దక్కించుకుంది. ఈ రికార్డుతో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పేరు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. యూట్యూబ్‌లో ఒక ఫుల్ లెంగ్త్ డబ్బింగ్ సినిమాకు 1 బిలియన్ వ్యూస్ సాధించిన తొలి తెలుగు హీరోగా ఆయన నిలిచారు. టాలీవుడ్‌కు చెందిన అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు హిందీలో డబ్ అయ్యి యూట్యూబ్‌లో విడుదలైనప్పటికీ, ఒక్క సినిమాతో ఈ స్థాయి వ్యూస్‌ను అందుకోవడం ప్రత్యేకమైన విజయంగా చెప్పవచ్చు. ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించగా, జగపతిబాబు, శరత్ కుమార్ కీలక పాత్రలు పోషించారు. థియేటర్లలో డీసెంట్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్‌లలో మాత్రం అసాధారణ ఆదరణను దక్కించుకుంది.



# విశ్వనాధ్ అండ్ సన్స్ విడుదలకు సిద్ధం

ప్రస్తుతం 'కరుప్పు' సినిమా భారీ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు హీరో సూర్య. అదే ఉత్సాహంతో తన కొత్త సినిమా గురించి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య హీరోగా నటిస్తున్న చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ఈ సినిమాలో సూర్య అభిమానులకు ఓ స్పెషల్ ట్రీట్ ఇవ్వనున్నారు. 2014లో వచ్చిన 'అంజన్' మూవీలో 'ఏక్ దో తీన్' పాట పాడిన సూర్య.. మళ్లీ ఇన్నాళ్లకు ఈ సినిమా కోసం గొంతు సవరించుకున్నారు. ఇందులో సూర్య స్వయంగా ఓ పాట పాడారు. ఇదొక పూర్తి స్థాయి హుషారైన డ్యాన్స్ నంబర్ అని తెలుస్తోంది. ఈ పాటకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం ఇవ్వగా.. కెన్ కరుణాస్ లిరిక్స్ అందించారు. ఈ విషయాన్ని జీవీ ప్రకాష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సూర్య పాడిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలవనుంది. ఇటీవల ఈ సినిమాలోని 'నేనో బటర్‌ఫ్లై' పాటకు మంచి స్పందన వచ్చింది. ఇక ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్, సీనియర్ నటి రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma